RNI No: APTEL /25/A2860

సీమ వార్త సాయంకాలం

అనంతపురం | సంపుటి : 1 | సంచిక : 100 | పేజీలు : 4 | సోమవారం 12 అక్టోబర్ 2026 | ఎడిటర్ : బీరే ఈశ్వరయ్య | వెల : 2/-



ఆసుపత్రుల బిల్లులపై కేంద్రం సీరియస్.. రాష్ట్రాలకు కీలక ఆదేశాలు

ఎస్ఐఆర్ రగడ.. సుప్రీం మెట్లెక్కిన ఇండియా కూటమి నేతలు



- ఈసీ చేపట్టిన ఓటర్ల జాబితా సవరణపై సుప్రీంకోర్టులో పిటిషన్
- రాహుల్ గాంధీ సహా 11 మంది 'ఇండియా' కూటమి నేతల పిటిషన్
- ఓటర్లను భారీగా తొలగించారని, అవకతవకలు జరిగాయని ఆరోపణ
- సీజేఐ సూచన మేరకే కోర్టును ఆశ్రయించినట్లు వెల్లడించిన రాహుల్
- విపక్షాల ఆరోపణలు నిరాధారమంటూ బీజేపీ ఎదురుదాడి

వివరాలు 2లో..

మున్సిపల్ ఎన్నికలకు రిజర్వేషన్లకు తుది రూపు

- మొత్తం 106 మున్సిపాలిటీలు, 17 కార్పొరేషన్లకు తుది జాబితా విడుదల
- మున్సిపాలిటీలలో బీసీలకు 35, ఎస్సీలకు 14, ఎస్టీలకు 3 చైర్మన్ పీఠాలు
- అన్ని కేటగిరీలలో కలిపి మహిళలకు 50 స్థానాలు కేటాయింపు
- రాష్ట్ర ఎన్నికల సంఘం అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది



అమరావతి

ఆంధ్రప్రదేశ్‌లో జరగనున్న పురపాలక ఎన్నికలకు సంబంధించి రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ఈసీ) కీలక ప్రకటన విడుదల చేసింది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 106 మున్సిపాలిటీలు, 17 మున్సిపల్ కార్పొరేషన్లలో చైర్మన్, మేయర్ పదవులకు రిజర్వేషన్లను ఖరారు చేస్తూ సోమవారం తుది జాబితాను ప్రకటించింది. ఈ ప్రకటనతో మున్సిపల్ ఎన్నికల ప్రక్రియలో ఒక ముఖ్యమైన ఘట్టం పూర్తయింది. ఇక అన్ని రాజకీయ పార్టీలు తమ అభ్యర్థుల ఎంపికపై దృష్టి సారించేందుకు మార్గం సుగమమైంది. ప్రకటించిన జాబితా ప్రకారం, 106 మున్సిపాలిటీలలో చైర్మన్ పదవులకు గాను బీసీ (వెనుకబడిన తరగతులు) వర్గానికి 35 స్థానాలు, ఎస్సీ (షెడ్యూల్డ్ కులాలు) వర్గానికి 14 స్థానాలు, ఎస్టీ (షెడ్యూల్డ్ తెగలు) వర్గానికి 3 స్థానాలు కేటాయించారు. అన్ని కేటగిరీలలో కలిపి మహిళలకు మొత్తం 50 స్థానాలు రిజర్వ్ చేయడం గమనార్హం. కేటగిరీల వారీగా రిజర్వ్ చేయబడిన పురపాలక సంఘాల పూర్తి వివరాలు కింద ఇవ్వబడ్డాయి.

కేటగిరీల వారీగా పురపాలక సంఘాల జాబితా

ఎస్టీ (షెడ్యూల్డ్ తెగలు) – 3

ఎస్టీ – మహిళ: గూడూరు - మిగతా3లో

ప్రతి నియోజకవర్గంలో ఒక శ్రీవారి ఆలయం

- శ్రీవాణి ట్రస్టు ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 5,000 ఆలయాలు నిర్మించడమే లక్ష్యమన్న ఆనం
- ప్రతి నియోజకవర్గంలో రూ.5 నుంచి రూ.10 కోట్లతో శ్రీవారి ఆలయం
- 6,700 ఆలయాల్లో దూపదీప నైవేద్యాలకు



అమరావతి

రాష్ట్రవ్యాప్తంగా శ్రీవాణి ట్రస్టు ద్వారా 5,000 ఆలయాలను నిర్మించడమే ప్రభుత్వ లక్ష్యమని ఏపీ దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి వెల్లడించారు. నెల్లూరు జిల్లాలో ఈరోజు జరిగిన పలు అభివృద్ధి కార్యక్రమాల లో ఆయన పాల్గొన్నారు. పొదలకూరు మండలం మహమ్మదాపురం గ్రామంలో రూ.2 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయానికి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డితో కలిసి ఆయన భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం మాట్లాడుతూ... రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో ఒక్కో శ్రీవారి ఆలయాన్ని - మిగతా3లో



తిరుపతి స్వరూపం మారనుంది..

- వేల కోట్ల ప్రాజెక్టులకు చంద్రబాబు శంకుస్థాపన
- తిరుపతిలో రూ.3,222 కోట్ల అభివృద్ధి పనులకు సీఎం చంద్రబాబు శ్రీకారం
- అలిపిరి వద్ద భారీ ఇంటిగ్రేటెడ్ పిలిగ్రిమ్ టౌన్‌షిప్ నిర్మాణానికి శంకుస్థాపన
- టీటీడీ ఉద్యోగుల కోసం 418 ఎకరాల్లో నివాస లేఅవుట్ అభివృద్ధికి ఆమోదం
- భక్తుల సమాచారం కోసం 'వెంకటాద్రి యాప్'ను ఆవిష్కరించిన ముఖ్యమంత్రి
- నగరంలో రూ.242 కోట్లతో 9 మాస్టర్ ప్లాన్ రహదారుల నిర్మాణానికి శ్రీకారం

నిరసన స్థలంగా జంతర్ మంతర్ తొలగింపు..

- స్థలాన్ని మార్చగలరేమో కానీ ప్రజాగ్రహాన్ని మార్చలేరన్న కాంగ్రెస్
- ప్రభుత్వ నిర్ణయంపై తీవ్రంగా స్పందించిన కాంగ్రెస్, ఇతర ప్రతిపక్షాలు
- స్థలం మార్చగలరేమో కానీ, ప్రజల ఆగ్రహాన్ని చల్లార్చలేరని వ్యాఖ్య
- ఇది ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని, గొంతు నొక్కే ప్రయత్నమని ఆరోపణ



ఈడీ, సీబీఐ సరిపోక ఈసీని వాడుకుంటున్నారు



- కేంద్రంపై రేవంత్ రెడ్డి ఫైర్
- కేంద్ర ప్రభుత్వం ఈసీని దుర్వినియోగం చేస్తోందన్న సీఎం రేవంత్
- ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ పేరుతో బీజేపీ వ్యతిరేకుల ఓట్ల తొలగిస్తున్నారని ఆరోపణ
- సీఈసీ జ్ఞానేశ్ కుమార్ ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని విమర్శలు

హైదరాబాద్

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర ప్రభుత్వం, ఎన్నికల కమిషన్‌పై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ఈడీ, సీబీఐ, ఐటీ సంస్థలు సరిపోవన్నట్లుగా ఇప్పుడు మోదీ సర్కార్ ఎన్నికల కమిషన్‌ను (ఈసీ) కూడా దుర్వినియోగం చేస్తోందని ఆయన ఆరోపించారు. ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను అడ్డం పెట్టుకుని బీజేపీకి వ్యతిరేకంగా ఉన్నవారి ఓట్లను తొలగించే బాధ్యతను చీఫ్ ఎలక్షన్ కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్‌కు అప్పగించారని రేవంత్ రెడ్డి ఆరోపించారు. 1950లో ప్రజలకు ఓటు హక్కు కల్పించడానికి తీసుకొచ్చిన ఈ ప్రక్రియను, ఇప్పుడు బీజేపీ తన వ్యతిరేకుల ఓట్లను తొలగించడానికి వాడుకుంటోందని విమర్శించారు. ఈ చర్యల ద్వారా.. బీజేపీని వ్యతిరేకించే యువత, నిరుద్యోగులు, పేదలను లక్ష్యంగా చేసుకున్నారని ఆయన పేర్కొన్నారు. ఈసీలోని మిగతా ఇద్దరు కమిషనర్లు ఎస్ఐఆర్ ప్రక్రియలోని లోపాలను వ్యతిరేకించారని, దీనివల్ల జ్ఞానేశ్ కుమార్ ఏకపక్ష నిర్ణయాలు బయటపడ్డాయని రేవంత్ రెడ్డి తెలిపారు. అలాంటి అధికారిని తొలగించడానికి ప్రధాని నరేంద్ర మోదీకి అభ్యంతరం ఎందుకని ఆయన ప్రశ్నించారు. బీజేపీ మత, ప్రాంతీయ ప్రాతిపదికన ప్రజలను విభజించి, ధనవంతులు-బీజేపీ మద్దతుదారులు ఒకవైపు, పేదలు-గిరిజనులు-బీజేపీ వ్యతిరేకులు మరోవైపు అనేలా రెండు వర్గాలుగా చూస్తోందని ఆరోపించారు. ఈ పరిస్థితిని మరో స్వాతంత్ర్య సంగ్రామంగా అభివర్ణించిన రేవంత్, రాహుల్ గాంధీ చేపట్టిన 'జ్ఞానేశ్ కుమార్ గో బ్యాక్' ఉద్యమం దేశాన్ని కాపాడుతుందని అన్నారు. గతంలో జ్ఞానేశ్ కుమార్ నియామకాన్ని - మిగతా3లో



టెండర్లలో భారీ అవకతవకలు

- రేవంత్ సర్కారుపై రాజగోపాల్ రెడ్డి ఫైర్..
- రేడియల్ రోడ్ టెండర్లలో అవకతవకలంటూ రాజగోపాల్ రెడ్డి ఆరోపణ
- రూ.600 కోట్లు తక్కువకు బిడ్ వేసినా తమను తప్పించారని మండిపాటు
- సీఎం రేవంత్ శాఖలోనే దోపిడీ జరుగుతోందని తీవ్ర వ్యాఖ్యలు

హైదరాబాద్

తెలంగాణలో అధికార కాంగ్రెస్ పార్టీలో అంతర్గత విభేదాలు మరోసారి బయటపడ్డాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై మునుగోడు కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. హైదరాబాద్ గ్రోత్ కారిడార్ లిమిటెడ్ ఆధ్వర్యంలో చేపట్టిన రూ.3,296 కోట్ల రేడియల్ రోడ్-2 నిర్మాణ టెండర్ల ప్రక్రియలో భారీ అవకతవకలు జరిగాయని ఆయన సంచలన ఆరోపణలు చేశారు. తమ సొంత ప్రభుత్వంలోనే ఇలాంటి పరిస్థితులు రావడం బాధాకరమని ఆయన అన్నారు. మూడు ప్యాకేజీలకు గానూ ఇతర సంస్థల కన్నా రూ.600 కోట్లు - మిగతా3లో

ప్రజల దాహం కంటే బీర్లే ముఖ్యమా?

ప్రభుత్వంపై హరీశ్ రావు ఫైర్

సింగూరు ప్రాజెక్టు నీటిని మళ్లిస్తున్నారని హరీశ్ రావు ఆరోపణ

రాష్ట్రంలో కరెంట్ కోతలకు ప్రభుత్వ వైఫల్యమే కారణమన్న మాజీ మంత్రి

కోట్ల మంది తాగునీటి అవసరాలను పట్టించుకోవడం లేదని విమర్శ



హైదరాబాద్

రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. కోట్ల మంది ప్రజల తాగునీటి అవసరాలను పక్కనపెట్టి, బీర్ ఫ్యాక్టరీలకు ప్రాధాన్యత ఇస్తున్నారని ఆయన ఆరోపించారు. తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడిన ఆయన... ప్రభుత్వం నీటి, విద్యుత్ నిర్వహణలో పూర్తిగా విఫలమైందని ధ్వజమెత్తారు. సింగూరు ప్రాజెక్టు అంశాన్ని హరీశ్ రావు ప్రత్యేకంగా ప్రస్తావించారు. మరమ్మతుల పేరుతో ప్రాజెక్టు నుంచి 29 టీఎంసీల నీటిని ఖాళీ చేసి, పనులను అసంపూర్తిగా వదిలేశారని విమర్శించారు. ప్రస్తుతం ప్రాజెక్టులో కేవలం 3 టీఎంసీల నీరు మాత్రమే అందుబాటులో ఉన్నా, దానిని బీర్ ఫ్యాక్టరీలకు తరలిస్తున్నారని ఆరోపించారు. ఈ చర్య వల్ల హైదరాబాద్, రంగారెడ్డి, కామారెడ్డి, సంగారెడ్డి, మెదక్ జిల్లాల ప్రజల తాగునీటి భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వైఫల్యాల వల్లే రాష్ట్రంలో కరెంట్ కోతలు పెరిగాయని, ప్రభుత్వ విధానాలతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని హరీశ్ రావు అన్నారు. ఎల్ నినో ప్రభావంపై ముందుగానే హెచ్చరికలు ఉన్నప్పటికీ, దేవాదుల, కల్వకుర్తి వద్ద నీటిని లిఫ్ట్ చేయకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం వహించిందని, ఇది కృత్రిమ కరవుకు దారితీసిందని దుయ్యబట్టారు. మద్యం కంపెనీలకు నీటి కొరత రాకూడదని ఎక్సైజ్ మంత్రి వ్యాఖ్యానించడాన్ని ఆయన తప్పుపట్టారు.

సోమవారం 12 అక్టోబర్ 2026

సీమ వార్త సాయంకాలం

అనంతపురం జిల్లా/ సత్యసాయి (పుట్టపర్తి) జిల్లా

సమగ్రాభివృద్ధికి.... సమష్టిగా కృషి చేద్దాం..!!



ప్రజలకు మెరుగైన వసతులు కల్పించడమే లక్ష్యంగా పనిచేయాలి

...క్షేత్రస్థాయిలో ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

....బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలి

....పుట్టపర్తి స్వర్ణ వార్డు ఉద్యోగులు, మున్సిపల్ ఉద్యోగులతో సమీక్ష.

సమావేశంలో పాల్గొన్న..పల్లె సింధూర రెడ్డి, మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి.





నవరాత్రుల భద్రత... గుళ్లలో నిఘా నేత్రాలు..!!

.....దేవాలయాల్లో పటిష్ట జాగ్రత్త చర్యలు చేపట్టాలి.

..... అనంత లో దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో.... భక్తుల భద్రత కమిటీ సమావేశం.

..... అనంతలో....జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్

అనంతపురం, అక్టోబర్ 12 సీమ వార్త సాయంత్రం.

దసరా పండుగ, నవరాత్రుల సందర్భంగా దేవాలయాల్లో పటిష్ట జాగ్రత్త చర్యలు చేపట్టాలని జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో జిల్లా భక్తుల భద్రతా కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుతం దసరా నవరాత్రుల సందర్భంగా దేవాలయాల్లో భక్తుల సౌకర్యార్థం మరియు భద్రత కారణాల దృష్ట్యా మెరుగైన శానిటేషన్ ఏర్పాటు చేయాలని, నిఘా కెమెరాలు ఏర్పాటు చేసి మానిటర్ చేయాలని, పటిష్టమైన క్యూలైన్ ఏర్పాటు, మెరుగైన లైటింగ్ సౌకర్యం కల్పించడం, భక్తులకు త్రాగునీటి వసతి ఏర్పాటు చేయడం, అవసరమైన మరుగుదొడ్ల సౌకర్యం కల్పించడం చేయాలని ఆదేశించారు. జిల్లాలో 2,600 దేవాలయాల ఉండగా, అందులో ప్రధానంగా 10 దేవాలయాలకు నవరాత్రుల సందర్భంగా ఎక్కువ భక్తులు వచ్చే అవకాశం ఉందని, - మిగతా3లో







నేతల కేదీ నేతన్న సేవ... పురం వీధుల్లో నేతన్నల కన్నెర్ర..!!

తెలుగు తల్లి విగ్రహం వద్ద నుంచి తాసిల్దార్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ.

నేతన్న సేవ పథకంలో... అర్హులకు అన్యాయం, అనర్హులకే న్యాయం.

కార్మికులకు ప్రభుత్వ సాయం మొండి చెయ్యి... ఆకాశం అంటుతున్న ముడి సరుకు ధరలు.

తాసిల్దార్ కు వినతిపత్రం అందజేత... చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మ చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి.

హిందూపురం అక్టోబర్ 12 సీమ వార్త సాయంత్రం.

హిందూపురం మండల పరిధిలో గల చేనేత కార్మికులు సోమవారం మేళాపురం తెలుగు తల్లి సర్కిల్ నుండి ఎమ్మార్వో ఆఫీస్ వరకు నిరసన ర్యాలీ నిర్వహించడం జరిగింది. ప్రభుత్వం చేనేతల సంక్షేమం కోసం విద్యుత్ రాయితీఅందించింది .తదనంతరం వారి అభివృద్ధి కోసం నేతన్న సేవ అనే పథకం ఆగస్టు 7న జాతీయ చేనేత దినోత్సవం రోజు అమలు చేసింది కానీ హిందూపురం మండల పరిధిలో అత్యధిక సంఖ్యలో అది అమలు కాలేదు దానికి కారణం మన ఏడీవో పవన్ కుమార్ (ఫీల్డ్ ఆఫీసర్) వారి అలసత్వం కలిపి నిజమైన కార్మికులకు ఈ పథకం దూరమైంది ఇలా కొద్దిమంది అధికారుల నిర్లక్ష్యం వల్ల నిజమైన కార్మికులకు అన్యాయం జరిగిందని గుర్తించి ప్రభుత్వం గౌరవ

- మిగతా3లో



బలిజల బ్రాండ్ గోరంట్లలో ల్యాండ్..!!

.....గోరంట్ల కు చేరిన... శ్రీ కృష్ణ దేవ రాయల కాంస్య విగ్రహం.

.... మేళ తాళాలతో స్వాగతం పలికిన గోరంట్ల మండల బలిజ సోదరులు.

.... విగ్రహాన్ని సమకూర్చిన మంత్రి సవితమ్మకు కృతజ్ఞతలు తెలిపిన బలిజలు.



గోరంట్ల అక్టోబర్ 12 సీమ వార్త సాయంత్రం.

శ్రీకృష్ణదేవరాయల రెండవ రాజధాని ప్రాంతం గోరంట్ల మండల కేంద్రంలో ఆయన జ్ఞాపకార్థం స్థానిక మండల బలిజల కోరిక మేరకు మంత్రి సవితమ్మ సమకూర్చిన శ్రీకృష్ణదేవరాయల కాంస్య విగ్రహం సోమవారం గోరంట్ల కు చేరుకుంది. ఈ సందర్భంగా విజయవాడ నుంచి మంత్రి సవితమ్మ సహకారంతో ప్రత్యేక వాహనంలో గోరంట్ల కు చేరుకోగానే మండల బలిజ సంఘం నాయకులు బస్టాండ్ వద్ద మేళ తాళాలతో స్వాగతం పలుకుతూ ప్రత్యేక పూజలు నిర్వహించి బస్టాండ్ వద్ద ఏర్పాటుచేసిన ప్రత్యేక మండపంలో భారీ క్రేన్ సహాయంతో విగ్రహాన్ని భద్రపరిచారు.గత ఎన్నికల ముందు మంత్రి సవితమ్మ బలిజలు అంటే నాకు ప్రత్యేక అభిమానం ఉందని నా చిన్ననాటి సమయంలో బలిజల కుటుంబాల్లో ఆప్యాయంగా ఆత్మీయంగా - మిగతా3లో

సీమ వార్త సాయంకాలం
సోమవారం 12 అక్టోబర్ 2026

సమగ్రాభివృద్ధికి....సమష్టిగా కృషి చేద్దాం..!!



పుట్టపర్తి, అక్టోబర్ 12: సీమ వార్త సాయంత్రం. పుట్టపర్తి మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి, పట్టణ ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే ధ్యేయంగా అధికారులు, ఉద్యోగులు సమష్టిగా కృషి చేయాలని పుట్టపర్తి ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం జానకీ రామయ్య కళ్యాణ మండలం లో సోమవారం పుట్టపర్తి స్వర్ణ వార్డు ఉద్యోగులు, మున్సిపల్ అధికారులతో నిర్వహించిన సమావేశంలో పుట్టపర్తి ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ.. ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. పట్టణంలోని ప్రతి వార్డులో ప్రజలకు ఎదురవుతున్న సమస్యలను క్షేత్రస్థాయిలో గుర్తించి, వాటి పరిష్కారానికి చిత్తశుద్ధితో పనిచేయాలని స్పష్టం చేశారు.ప్రజలకు తాగునీరు, పారిశుద్ధ్యం, వీధి దీపాలు, డ్రైనేజీ, రహదారులు తదితర మౌలిక వసతులకు సంబంధించి ఎలాంటి సమస్యలు ఎదురైనా సత్వరమే స్పందించి పరిష్కరించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి రాకుండా అధికారులు, సిబ్బంది చొరవ చూపాలని సూచించారు ప్రజల సమస్యలను నిర్లక్ష్యం చేస్తే ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుందని, అలాంటి పరిస్థితులకు తావివ్వకుండా ప్రతి ఉద్యోగి అంకితభావంతో విధులు నిర్వహించాలని పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు సమర్థవంతంగా చేరేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు.

పుట్టపర్తి పట్టణ అభివృద్ధి మనందరి బాధ్యత అని పేర్కొంటూ, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునేలా సేవలందించాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి సూచించారు. ప్రజలకు మెరుగైన వసతులు కల్పిస్తూ, పుట్టపర్తి పట్టణాన్ని సమష్టి కృషితో ప్రగతి పథంలో నడిపించాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు,మున్సిపల్ ఉద్యోగులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నవరాత్రుల భద్రత... గుళ్ల లో నిఘా నేత్రాలు..!!

-మొదటిపేజీ తరువాయి

జిల్లాలోని శ్రీ కాశీ విశ్వేశ్వర కోదండరామస్వామి దేవాలయం, శ్రీ చింతల వెంకటరమణ స్వామి దేవాలయం, శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి దేవాలయం, కసాపురం శ్రీ నెట్టికంటి ఆంజనేయ స్వామి దేవాలయం, గవిమఠం, పెన్నహోబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయం, తదితర దేవాలయాలకు భక్తులు వచ్చే అవకాశం ఉందని, ఆయా దేవాలయాల్లో పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. ఆయా దేవాలయాల్లో శానిటేషన్ కు సంబంధించి సంబంధిత పంచాయతీ సెక్రెటరీలు, ఎంపిడిఓలు, మున్సిపల్ కమిషనర్ లతో సంబంధిత దేవాలయ ఈఓలు సమన్వయం చేసుకుని పని చేయాలన్నారు. అవసరమైన చోట బ్యారికేడింగ్ ఏర్పాటు, ముఖ్యమైన రోజుల్లో 24 గంటల విద్యుత్ సరఫరా, సిసిటివి కెమెరాల ద్వారా పర్యవేక్షణ, మరుగుదొడ్ల సౌకర్యం కల్పించడం, నిత్యం శుభ్రపరచడం చేయాలని, త్రాగునీటి సౌకర్యం కల్పించడం, ఫైర్ సేఫ్టీ, ప్రసాదం నాణ్యతగా అందించడం లాంటి అన్ని రకాల చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ విషయమై ఆయా శాఖల అధికారులతో సమన్వయం చేసుకుని ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు చేయాలని దేవదాయ శాఖ అధికారులను ఆదేశించారు. అంతకుముందు కసాపురం శ్రీ నెట్టికంటి ఆంజనేయ స్వామి దేవాలయం వేదపండితులు, అర్చకులు జాయింట్ కలెక్టర్ కు వేదఆశీర్వాదం అందించారు.ఈ సమావేశంలో ఎండోమెంట్ అసిస్టెంట్ కమిషనర్ సుధారాణి, డిఎండబ్ల్యూఓ రామసుబ్బారెడ్డి, కసాపురం ఆలయం డిప్యూటీ కమిషనర్ విజయరాజు, పెన్నోబుళం ఈవో రమేష్ బాబు, ఈవోలు అక్కిరెడ్డి, నాగేంద్రుడు, ఎండోమెంట్ టౌన్ ఇన్స్పెక్టర్ వన్నూరుస్వామి, తదితరులు పాల్గొన్నారు.

బడా నాయకుల జేబుల్లోకి ఉపాధి హామీ బిల్లులు

ప్రజా గ్రీవెన్స్ లో రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ ఫిర్యాదు

విచారించి చర్యలు తీసుకుంటామన్న ఎంపీడీవో



ఓబులదేవరచెరువు (అక్టోబర్13)సీమవార్త అధికార పార్టీ చెందిన కొంతమంది బడా నాయకుల జేబుల్లోకి ఉపాధి హామీ బిల్లులు వెళుతున్నట్లు రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ (ఆర్సిపి)సత్యసాయి జిల్లా ఉపాధ్యక్షులు మున్నా...సోమవారం ప్రజా గ్రీవెన్స్ లో మండల పరిషత్ అధికారి శివరాం ప్రసాద్ రెడ్డి,డిప్యూటీ ఎంపీడీవో సోమశేఖర్ లకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మున్నా మాట్లాడుతూ.... మండలంలోని కొండకుమర్ల గ్రామానికి చెందిన కొంతమంది అధికార పార్టీ బడా నాయకులు ఉపాధి బిల్లులను తమ బ్యాంకు ఖాతాలోకి మళ్లించుకున్నట్లు తెలిపారు.నిరుపేద కూలీల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా అమలు పరుస్తున్న ఉపాధి హామీ పథకాన్ని దుర్వినియోగం చేసి బడా నాయకులు తమ స్వార్థం కోసం ఆ పథకాన్ని ఉపయోగించుకోవడం ఎంతవరకు సమంజసమన్నారు. ఇలా పలుకుబడి ఉన్న నాయకులు,కార్యకర్తలు ఉపాధి పనులు చేయకపోయినా సంబంధిత శాఖ అధికారులతో కుమ్మక్కై బిల్లులో జమ చేసుకోవడం చాలా విడ్డూరంగా ఉందన్నారు.సొంత పార్టీ నాయకులు అవినీతికి పాల్పడుతుండడంతో నిజమైన ఉపాధి కూలీలు నష్టపోతున్నారని అన్నారు.బడా నాయకులు పాల్పడిన అవినీతిని ఎత్తిచూపుతూ బ్యాంకు ఖాతాలోకి మళ్లిన వివరాలు అందుకు సంబంధించిన సాక్షాలను కూడా ఎంపీడీవోకు ఈ సందర్భంగా వారు సమర్పించారు.వెంటనే అవినీతికి పాల్పడిన ఉపాధి హామీ శాఖ అధికారులపై చర్యలు తీసుకొని అక్రమంగా బిల్లులు తమ ఖాతాల్లోకి జమైన బిల్లులకు సంబంధించిన నగదును రికవరీ చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రాయలసీమ కమ్యూనిస్టు పార్టీకి చెందిన పలువురు నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

లిమండల పరిషత్ అధికారి వివరణ:

ఉపాధి హామీలో జరిగిన అవినీతి పై విచారణ జరిపి అందుకు తగిన వివరాలను పై స్థాయి అధికారులకు నివేదిక అందించి తగిన చర్యలు తీసుకుంటామని మండల పరిషత్ అధికారి శివరాం ప్రసాద్ రెడ్డి వివరించారు.

బలిజల బ్రాండ్ గోరంట్లలో ల్యాండ్..!!





-మొదటిపేజీ తరువాయి

పెరిగానని ఆ జ్ఞాపకాల కోసం గోరంటలో స్థలం కేటాయింపు తో పాటు నా సొంత నిధులతో విగ్రహాన్ని ఏర్పాటు చేస్తానని, కాపు భవన్ కోసం స్థలం కేటాయిస్తానని ఇచ్చిన మాట ప్రకారం మంత్రి సవితమ్మ విగ్రహాన్ని సమకూర్చారు. విగ్రహ భూమి పూజ నాడు గోరంట్ల మండల బలిజ సంఘం సౌకర్యం కాపు భవనం కోసం ప్రభుత్వ భూమిని అర ఎకరా కేటాయించిన విషయం తెలిసిందే.ఈ నేపథ్యంలో గోరంట్ల మండల బలిజలు మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం విగ్రహ ఏర్పాటుకు స్థలం మరియు విగ్రహం కాపు భవనం కోసం అర్ధ ఎకరా భూమిని ఇచ్చిన సవితమ్మ కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బలిజ సంఘం నాయకులు పొగాకు సోమశేఖర్, టెక్స్టైల్ లక్ష్మీనారాయణ, గాజుల వేణుగోపాల్, పొగాకు హరి, డాక్టర్ రవితేజ, గుండె వైద్య నిపుణులు డాక్టర్ జయరాం, జనసేన సంతోష్, గాజుల రమేష్, గోవిందప్ప, గుంటిపల్లి సత్యనారాయణ రెడ్డి, నాగేష్, కమ్మవారి పల్లి జయ ప్రకాష్, గంగంపల్లి రుద్ర ప్రకాష్, గంగాధర, పసుపులేటి శ్రీనివాసులు, నరేంద్ర రాయల్, గాజుల వేణుగోపాల్, కమ్మలవాండ్లపల్లి ప్రభాకర, మాజీ సర్పంచ్ నరసింహమూర్తి,పాగుతోట వెంకటేష్,పులేరు డిష్ శీనా, చిన్న రాయల్, బాచన్నపల్లి కృష్ణమూర్తి,కిషోర్, చౌడేశ్వరి కాలనీ శ్రీనివాసులు,బాలు, చంద్రప్ప, చంద్ర తదితరులు పాల్గొన్నారు.

బలవంతపు భూసేకరణ ఆపాలి

2013 భూ సేకరణ చట్టాన్ని అమలు చేయాలని గుడిపల్లి గ్రామ ప్రజలు

ఆంధ్ర ప్రదేశ్ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మండల తహసిల్దార్ కార్యాలయం వద్ద నిరసన



సోమందేపల్లి అక్టోబర్ 12 సీమ వార్త సాయంకాలం మండల కేంద్రంలోని గుడిపల్లి గ్రామ ప్రజలు గుడిపల్లి రిజర్వాయర్ ప్రతిపాదనను విరమించుకోవాలని, గ్రామ ప్రాచీన దేవాలయం అయిన శ్రీ సజ్జగంట రంగనాథ స్వామి దేవాలయం, మా భూములు, మా బోరు బావులు, పండ్ల తోటలు, పశువులతో పాటు మా జీవనోపాధిని కాపాడాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మండల తహసిల్దార్ కార్యాలయం వద్ద రిజర్వాయర్ వ్యతిరేక పోరాట కమిటీ సభ్యులు పెద్ద సుబ్బన్న రంగప్ప అధ్యక్షతన నిరసన ధర్నా చేపట్టారు.ఈ సందర్భంగా సంఘం జిల్లా కమిటీ సభ్యులు పెద్దన్న, పెద్ద సుబ్బన్న, రంగప్ప లు మాట్లాడుతూ గుడిపల్లి గ్రామ చిన్న,పేద,దళిత, గిరిజన రైతులు పరిశ్రమలకు, ప్రభుత్వ అభివృద్ధి పనులకు వ్యతిరేకం కాదని తెలిపారు. అందుకు అనుగుణంగానే ఇప్పటికే పరిశ్రమల కోసం ఎస్ఎల్ఏపి, బి హెచ్ ఇఎల్, ఎయిర్ బస్ ఏర్పాట్లకు భవిష్యత్ అవసరాల కోసం ఏపీ ఐఐసీ ద్వారా 1100 ఎకరాలు ఇచ్చి సహకరించామన్నారు. ఇప్పటికే భూములు కోల్పోయిన మా కుటుంబాల జీవనం ప్రశ్నార్థకంలో ఉందని మరో మారు సాగు, త్రాగునీరు పేరు చెప్పి మా గ్రామంలో రిజర్వాయర్ ప్రతిపాదన చేయడం మా కుటుంబాలను తీవ్ర ఆందోళనకు గురి చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకే గ్రామంలో పలు దపాలుగా వేలాది ఎకరాలు భూసేకరణ చేయడం 2013 భూ సేకరణ చట్టానికి విరుద్ధమని భావిస్తు గుర్తు చేశారు. మా గ్రామానికి నష్టం చేసే రిజర్వాయర్ రద్దు కోసం అవసరమైతే మా గ్రామం నుండి మంత్రి సవితమ్మ ఇంటి వరకు పాదయాత్ర చేపట్టి మా ప్రాణాలు పణంగా పెట్టి పోరాడుతామని హెచ్చరించారు. రిజర్వాయర్ వల్ల ఉమ్మడి కుటుంబాలను విచ్ఛిన్నం చేసి సంవత్సరానికి 3 పంటలు పండి వందలాది పశువులు, వేలాది గొర్రెలు మేకలు, పండ్ల తోటలు వల్ల ఉపాధి పొంది ఆహ్లాదకరమైన మా జీవనానికి ఇంకా మా విశ్వాసం భక్తి శ్రీకృష్ణదేవరాయల నాటి మా గ్రామ రక్షణ ప్రాచీన శ్రీ సజ్జగంట రంగనాథ స్వామి దేవాలయానికి నష్టం కలిగే గుడిపల్లి రిజర్వాయర్ ను వ్యతిరేకిస్తూ తహసిల్దార్ కు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేశారు. స్పందించిన తహసీల్దార్ మారుతి ప్రసాద్ మాట్లాడుతూ ఇప్పటి వరకు ఉన్నతాధికారులు నుండి ఎటువంటి ఆదేశాలు లేదా ఇరిగేషన్ నుండి ప్రతిపాదనలు కానీ లేవని మరింత నిర్దిష్ట సమాచారం రెండ రోజులలో తెలుపుతామన్నారు.ఈ కార్యక్రమంలో గుడిపల్లి గ్రామ ప్రజలు సజ్జప్ప, వెంకట రమణ,ముద్దప్ప,లక్ష్మీనారాయణ,వెంకటప్ప, నరసింహులు, అంజనప్ప, రంగ, వెంకటేష్, శ్రీనివాసులు, సజ్జప్ప, లక్ష్మీనారాయణ, మూర్తి, చంద్ర, దినేష్ , ఆదినారాయణ,కళ్యాణ్, అంజి, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

బ్యాడనూరు జిల్లా పంచాయతీ ఆకాంక్షిగా పూజారప్ప



పావగడ, అక్టోబర్ 12 సీమవార్త సాయంత్రం. పావగడ: కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వం జిల్లా పంచాయతీ, తాలూకా పంచాయతీల రిజర్వేషన్లు ప్రకటించడంతో తాలూకాలో రాజకీయ కార్యకలాపాలు ఊపందుకున్నాయి. రాష్ట్రంలో రానున్న జిల్లా, తాలూకా పంచాయతీ ఎన్నికల వేడి రోజురోజుకూ పెరుగుతుండగా, రాజకీయ పార్టీల్లో సన్నాహాలు ముమ్మరమయ్యాయి. రైతుల గొంతుకగా పోరాటమే జీవితంగా, రైతు కుటుంబాలకు, అసహాయులకు అండగా నిలిచి నిరంతరం పోరాడుతున్నానని, ఈసారి బ్యాడనూరు జిల్లా పంచాయతీ స్థానానికి బలమైన ఆకాంక్షిగా ఉన్నానని కర్ణాటక రాష్ట్ర రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు పూజారప్ప తెలిపారు. కరువు, పంట నష్టం, అప్పుల భారం, విద్యుత్ సమస్య, నీటి కొరత, మద్దతు ధర కోసం పోరాటం.. ఇవన్నీ తుమకూరు జిల్లా రైతుల నిత్య సవాళ్లు అని, ఇలాంటి కష్ట సమయంలో రైతుల తరఫున నిరంతరం పోరాడుతున్నానన్నారు. పదవి కోసం కాదు, రైతుల ప్రయోజనాల కోసం ఎన్నో ఏళ్లుగా రైతుల సమస్యలకు గొంతుకగా నిలిచానని, ప్రతి పోరాటంలో ముందు వరుసలో ఉన్నానని చెప్పారు. శాశ్వత తాగునీటి పథకం కోసం జిల్లాలో పూజారప్ప నేతృత్వంలో జరిగిన నిరవధిక ధర్నా రాష్ట్ర దృష్టిని ఆకర్షించిందని, ఈ నిరంతర పోరాట ఫలితంగా తుంగభద్ర తాగునీటి ద్వారా కుటుంబాలకు స్వచ్ఛమైన తాగునీరు అందుతోందని తెలిపారు.

మున్సిపాలిటీలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం.

23 వార్డుల్లో 22 కోట్లతో పలు పనులకు భూమి పూజ.



పెనుకొండ అక్టోబర్ 12 సీమవార్త సాయకాలం. మున్సిపాలిటీలో అభివృద్ధి ధ్యేయంగా సీసీ రోడ్లు, డ్రైనేజీ, పలు అభివృద్ధి పనులకు మంత్రి సవిత 22 కోట్లు నిధులు మంజూరు చేయించినట్లు సోమవారం కన్వీనర్ శ్రీరాములు యాదవ్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల 3.5 కోట్లతో నూతనం గా నిర్మించనున్న మున్సిపాలిటీ కి భూమి పూజ చేసి శిలా ఫలకం వేసినట్లు తెలిపారు. కన్వీనర్ శ్రీరాములు యాదవ్ ఆధ్వర్యంలో టీడీపీ నాయకులు త్రివేంద్ర సమక్షంలో, గుత్తేదారు రామానాయుడు, టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు కలిసి శ్రీరాములయ్య కాలనీ లో 9.60 లక్షలతో డ్రైనేజీ నిర్మాణం, మారుతినగర్ లో రూ.9 లక్షలు,జీఐసీ కాలనీ లో రూ.16 లక్షలు, న్యూ కాలనీ లో రూ.10 లక్షలు, పరమేశ్వరపురం లో రూ.12 లక్షలు, వజ్రాల పేట లో రూ.32 లక్షలు, దర్గా పేట లో రూ.22 లక్షలు,అర్బన్ కాలనీ లో రూ.5.40 లక్షలు, బోయపేట రూ.15 లక్షలు, వీఆర్ పల్లి లో రూ.6 లక్షలు, ఇస్లాపురం లో రూ.6.40 లక్షలతో నూతన సీసీ రోడ్లు, డ్రైనేజి పనులు ప్రారంభించారు.ఈ కార్యక్రమం లో కౌన్సిలర్ గీత హనుమంత్, వడ్డే చంద్ర, సోము, శీనప్ప,నారాయణ నాయక్,చంద్రకాంతమ్మ, జనసేన శ్రీదేవి,రవి, మల్లికార్జున,హరి,సుబ్బు,మైనారిటీ నాయకులు బండా నూర్, షౌకత్,దాదు, హుజూరుల్లా, సాదిక్,టీడీపీ జనసేన బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

నేతల కేదీ నేతన్న సేవ...

పురం వీధుల్లో నేతన్నల కన్నెర్ర..!!



-మొదటిపేజీ తరువాయి



చేనేత శాఖా మంత్రివర్యులు సవితమ్మ రెండో విడత కార్మికులకు అందిస్తామని తెలిపారు. ఆగస్టు 7న మొదలైన ఇప్పటికి రెండు నెలలు పూర్తయింది. కానీ ఇప్పటికీ అమలు కాలేదు. 15 రోజుల క్రితం అనంతపురం ఏడిఓ పూల శ్రీనివాసులు గారు తనిఖీ నిర్వహించి హెచ్ ఓ డి కి మా వివరాలు పంపాము అని తెలిపారు .ఒకవైపు సిల్క్ ధర 6700. వార్పు 7100 ఇలా పెరిగిన ముడి సరుకులు ధరలు చేనేత కార్మికులకు నడ్డి విరుస్తున్నాయి ఇటువంటి సమయంలో నేతన్నసేవ చేనేతలకు ఎంతో ఆసరాగా ఉంటుంది .కావున ప్రభుత్వం వెంటనే నిజమైన అర్హత కలిగిన ప్రతి చేనేత కార్మికునికి నేతన్న సేవ అమలు చేయాలని ఈరోజు ఎమ్మార్వో కి వినతి పత్రం అందించడం జరిగింది. వారు మా సమస్యను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తారని పరిష్కారం దిశగా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చేనేత ఐక్యవేదిక సభ్యులు దేవరాజు, సోమశేఖర్, కుమార్ మరియు అత్యధిక సంఖ్యలో చేనేత కార్మికులు పాల్గొన్నారు.

గోరంట్ల గ్రంథాల శాఖను తనిఖీ చేసిన..

జిల్లా కార్యదర్శి.



గోరంట్ల అక్టోబర్ 12 సీమ వార్త సాయంత్రం. గోరంట్ల శాఖా గ్రంథాలయమును ఉమ్మడి అనంతపురం జిల్లా గ్రంథాలయ సంస్థ,కార్యదర్శి జె. శివప్రసాదు అకస్మిక తనిఖీ చేయడమైనది. ఈ సందర్భంగా పలు రికార్డులు పరిశీలించడమైనది పరిశీలనలో అన్ని రికార్డులు సక్రమంగా నిర్వహింపబడుతున్నట్లు గమనించడమైనది గ్రంథాలయ సెస్సు వసూలు కు కృషి చేయాలని గ్రంథాలయ అధికారికి సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

సీమ వార్త సాయంకాలం

సోమవారం 12
అక్టోబర్ 2026

మా పల్లె జనానికి... పార్థుని పానీ.

ఎంపీ పార్థసారధి నిధులతో వేసిన బోరు లో పుష్కలమైన నీళ్లు.

ఎంపీకి రుణపడి ఉంటాం....త్వరలో ఆయన చేతుల మీదుగా ప్రారంభం.





గోరంట్ల అక్టోబర్ 12 సీమ వార్త సాయంత్రం. మా గ్రామ ప్రజల అభ్యర్థన మేరకు స్పందించిన హిందూపురం పార్లమెంటు సభ్యులు బీకే పార్థసారథి తన నిధులతో గ్రామ తాగునీటి సమస్య పరిష్కారం కోసం వేసిన బోరులో పుష్కలమైన నీళ్లు రావడంతో తాత్కాలికంగా తాగునీటి సమస్య తీరిందని గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.గోరంట్ల మండలం కమ్మవారి పల్లి పంచాయతీ ఎముకల గుట్టపల్లి గ్రామంలో ఇటీవల ఎంపీ నిధులతో బోరువేయగ సమృద్ధిగా నీరు పడడంతో బోరుబావికి మోటార్ పంపు సెట్ మరియు పైప్ లైన్ కోసం మళ్లీ ఎంపీ గారు నిధులు మంజూరు చేయగా నిన్నటి రోజున వర్క్ మొత్తం పూర్తి చేసి ప్రజలకు నీటి సమస్య లేకుండా చేసినందుకు హిందూపురం పార్లమెంటు సభ్యులు బికె పార్థసారథి కి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు ఇందుకోసం ఎంపీ నిధులు మొత్తం 7 లక్షల రూపాయలు ఖర్చు చేశారు అంతేకాకుండా త్వరలోనే ఎంపీ బి కే పార్థసారథిచేతుల మీదుగా ప్రారంభోత్సవం జరుగుతుందని తెలుగుదేశం పార్టీ నాయకులు మని శేఖర్ రెడ్డి తెలియజేశారు

ఆధ్యాత్మిక సేవతో చిన్నారి జన్మదిన వేడుకలు



ప్రొద్దుటూరు, అక్టోబర్ 12, (సీమవార్త , సాయంకాలం): జన్మదిన వేడుకలను అన్నదాన సేవతో నిర్వహించడం అభినందనీయమని చాటుతూ, శివోహం అన్నప్రసాద సేవా సంఘం ఆధ్వర్యంలో సోమవారం ముక్తి రామేశ్వరంలోని హనుమత్ లింగేశ్వర స్వామి దేవస్థానం ఆవరణంలో అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. దేవీ నవరాత్రుల రెండో రోజు అమ్మవారి ఆశీస్సులతో పవన్ కుమార్, లక్ష్మీప్రసన్న దంపతుల కుమారుడు కేదార్ జన్మదినాన్ని పురస్కరించుకుని ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా 600 మందికి పైగా భక్తులు, నిరుపేదలు అన్నప్రసాదాన్ని స్వీకరించి చిన్నారి కేదార్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించిన కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శివోహం అన్నప్రసాద సేవా సంఘం అధ్యక్షుడు శెట్టిపల్లి రాంప్రసాద్ రెడ్డి, కార్యదర్శి డాక్టర్ ఎం. సూర్యనారాయణ రెడ్డి, కోశాధికారి ఎం.వి. నారాయణ, సంయుక్త కార్యదర్శులు గజ్జల వెంకటేశ్వర రెడ్డి, హైమావతి, లింగారెడ్డి, ఎన్. జగన్ మోహన్ రెడ్డి, దేవానందం, వెంకటేశ్వర్లు, సుబ్బరాయుడు, కేదార్ కుటుంబ సభ్యులు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

కాలువ పనులు పూర్తయితే 2 వేల ఎకరాలకు సాగునీరు



సోమందేపల్లి అక్టోబర్ 12 సీమ వార్త సాయంకాలం మరువకుంటపల్లి నుండి చాలకూరు వరకు బిటి రోడ్ నిర్మాణానికి, హంద్రీనీవా కాలువ నుండి చాలకూరు చెరువు వరకు ఫీడర్ చానెల్ కాలువ పనులకు సోమవారం కూటమి నాయకులు భూమి పూజ చేశారు. మంత్రి సవితమ్మ ఆశీస్సులతో ఈ కాలువ పూర్తి అయితే చుట్టుపక్కల 7 చెరువులకు సాగు నీరు ఇవ్వడం ద్వారా 2000 ఎకరాలు వ్యవసాయ భూమి సాగులోకి రావడం జరుగుతుందని నాయకులు, అధికారులు తెలిపారు.ఈ సందర్భంగా చాలకూరు, మరువకుంటపల్లి గ్రామస్థులు మంత్రి సవితమ్మ కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర సగర ఉప్పర కార్పొరేషన్ ఛైర్మన్ రంగేపల్లి వెంకటరమణ, రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ డి.విఆంజనేయులు, టీడీపీ మండల కన్వీనర్ నడిమిపల్లి వెంకటేష్,మండల నాయకులు భానుకీర్తి, సిద్ధలింగప్ప, రామకృష్ణ, నీరుగంటి చంద్ర,శ్రీరాములు, జనసేన నాగరాజు, సూర్యనారాయణ, శ్రీరాములు, హనుమంతు,బి అంజినప్ప, లక్ష్మీనరసప్ప రవిశేఖర్ రెడ్డి ,సుధాకర రెడ్డి మరియు అధికారులు,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

లేపాక్షిలో రేపు జనసేన పార్టీ కీలక సమావేశం

లేపాక్షి అక్టోబరు 13 సీమ వార్త: సీమవార్త నాయకులు, కార్యకర్తలు, పాత్రికేయులు హాజరుకావాలని పిలు జనసేన పార్టీ బలోపేతం, పార్టీ కార్యక్రమాలపై చర్చించేందుకు అక్టోబర్ 13వ తేదీ మంగళవారం లేపాక్షి బస్టాండ్ ఆవరణలో జనసేన పార్టీ సమావేశం నిర్వహించనున్నట్లు పార్టీ నాయకులు తెలిపారు. హిందూపురం జనసేన నాయకులు బి. నవీన్ నిశ్చల్, హిందూపురం నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆకుల ఉమేష్ ఆధ్వర్యంలో ఈ సమావేశం జరగనుంది. ఈ సందర్భంగా జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. అలాగే ప్రింట్ మీడియా పాత్రికేయులు సమావేశానికి హాజరై కార్యక్రమ విశేషాలను ప్రజలకు తెలియజేయాలని కోరారు. పార్టీ శ్రేణుల ఐక్యత, సమన్వయం, ప్రజల్లో పార్టీ కార్యక్రమాల విస్తరణకు ఇటువంటి సమావేశాలు దోహదపడతాయని నాయకులు పేర్కొన్నారు. పార్టీ అభివృద్ధి లక్ష్యంగా నిర్వహించనున్న ఈ సమావేశానికి జనసేన శ్రేణులంతా సమయానికి హాజరై విజయవంతం చేయాలని హిందూపురం జనసేన పార్టీ కార్యాలయం ద్వారా విజ్ఞప్తి చేశారు.

పుట్టినరోజు సందర్భంగా అగాపే ఆశ్రమంలో అన్నదానం



యాడికి అక్టోబర్ 12 సీమ వార్త సాయంకాలం యాడికి మండల కేంద్రం కమలపాడు రోడ్డు రాఘవేంద్ర కాలనీలో ఉన్న అగాపే ఆశ్రమంలో గాన్విక పుట్టినరోజు శుభ సందర్భంగా అన్నదానం చేయడం జరిగింది రంగం రామాంజనేయులు భార్య మంజుభార్గవి కుమార్తె గాన్విక మొదటి పుట్టినరోజు శుభ సందర్భముగా అగాపే ఆశ్రమంలోని వృద్ధులకు అన్నదానం చేయడం ద్వారా వారి కుమార్తెకి అలాగే వారి కుటుంబానికి ఆశీర్వాదం అని భావించి ఎంతో సంతోషముతో భోజనాలు వారే స్వయంగా సిద్ధం చేసుకుని ఆశ్రమంలోనికి వచ్చి వారి కుటుంబమంతా కలసి వృద్ధులకు నిరాశ్రయులకు అన్నదానం చేశారు. తాతయ్య రంగం రంగనాయకులు నానమ్మ మాధవి మరియు రవి కుటుంబస్తులంతా పాల్గొన్నారు. ఇందు నిమిత్తమై ఆశ్రమ ఫౌండర్ బత్తుల ప్రసాద్ ఆశ్రమంలోని వారంతా కుమార్తె గాన్వికకు శుభాకాంక్షలు తెలియజేసి రెండు చేతులెత్తి నిండు మనసుతో దీవించి కుటుంబానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

ఆధ్యాత్మిక సేవతో చిన్నారి జన్మదిన వేడుకలు



ప్రొద్దుటూరు, అక్టోబర్ 12, (సీమవార్త , సాయంకాలం): జన్మదిన వేడుకలను అన్నదాన సేవతో నిర్వహించడం అభినందనీయమని చాటుతూ, శివోహం అన్నప్రసాద సేవా సంఘం ఆధ్వర్యంలో సోమవారం ముక్తి రామేశ్వరంలోని హనుమత్ లింగేశ్వర స్వామి దేవస్థానం ఆవరణంలో అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. దేవీ నవరాత్రుల రెండో రోజు అమ్మవారి ఆశీస్సులతో పవన్ కుమార్, లక్ష్మీప్రసన్న దంపతుల కుమారుడు కేదార్ జన్మదినాన్ని పురస్కరించుకుని ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా 600 మందికి పైగా భక్తులు, నిరుపేదలు అన్నప్రసాదాన్ని స్వీకరించి చిన్నారి కేదార్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించిన కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శివోహం అన్నప్రసాద సేవా సంఘం అధ్యక్షుడు శెట్టిపల్లి రాంప్రసాద్ రెడ్డి, కార్యదర్శి డాక్టర్ ఎం. సూర్యనారాయణ రెడ్డి, కోశాధికారి ఎం.వి. నారాయణ, సంయుక్త కార్యదర్శులు గజ్జల వెంకటేశ్వర రెడ్డి, హైమావతి, లింగారెడ్డి, ఎన్. జగన్ మోహన్ రెడ్డి, దేవానందం, వెంకటేశ్వర్లు, సుబ్బరాయుడు, కేదార్ కుటుంబ సభ్యులు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

సవితమ్మ ప్రజా సేవలో మేము సైతం.

అన్న క్యాంటీన్ లో....వాలంటీర్లుగా పేదలకు అన్నం వడ్డించిన తెలుగు తమ్ముళ్లు.

పాల్గొన్న టిడిపి జిల్లా కార్యదర్శి నరేష్.



గోరంట్ల అక్టోబర్ 12 సీమ వార్త సాయంత్రం. గోరంట్ల ప్రాంత పేద ప్రజల కడుపు నింపాలని ఐదు రూపాయలకే పౌష్టికాహార భోజనాన్ని తన సొంత ఖర్చులతో తన తండ్రి జ్ఞాపకార్థం నిర్వహిస్తున్న అన్నా క్యాంటీన్ లో సోమవారం మండల తెలుగుదేశం పార్టీ నాయకులు వాలంటీర్లుగా ఏర్పడి పేద ప్రజలకు అన్నం వడ్డించి సవితమ్మ ప్రజల కోసం చేస్తున్న సేవా కార్యక్రమాల్లో మేము సైతం అంటూ పాలుపంచుకున్నారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమాలకు తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యదర్శి నరేష్ పాల్గొన్నారు. ఇందులో భాగంగా టిడిపి జిల్లా కార్యదర్శి నరేష్, మండల టిడిపి నాయకులు పసుపులేటి శ్రీనివాసులు, మల్లాపల్లి మహమ్మద్, కక్కల రఘునాథ్ రెడ్డి, ప్రతాప్ నాయుడు, చింతా రామచంద్రారెడ్డి, కురుబ మల్లికార్జున, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ దేవాంగం శ్రీనివాసులు, మేకల జయరాం, మందలపల్లి గంగాధర,జనసేన కావేరి, నాగమణి,తదితరులు పాల్గొన్నారు.

ఈ సిమెంట్ రోడ్డు నాదేనంటూ... ఫెన్సింగ్.

నివాస ప్రాంతాల ప్రజల రాకపోకలు బంద్... నార్సింపల్లిలో ఘటన.

తాసిల్దార్ కు ఫిర్యాదు చేసిన గ్రామస్తులు... న్యాయం చేస్తామన్న తాసిల్దారు.



గోరంట్ల అక్టోబర్ 12 సీమ వార్త సాయంత్రం. గ్రామ ప్రజల సౌకర్యం ప్రభుత్వ నిధులతో గత ఎనిమిది సంవత్సరాల క్రితం లక్షలాది రూపాయల ఖర్చుతో మా గ్రామంలో ప్రజల రాకపోకలకు మరియు రైతులు పొలాలకు వెళ్లేందుకు సౌకర్యంగా ఉండాలని ఉద్దేశంతో సిమెంట్ రోడ్డు వేశారని అయితే ఎనిమిది సంవత్సరాల అనంతరం ఒక వ్యక్తి వచ్చి ఈ సిమెంట్ రోడ్డు వేసిన స్థలం నాదేనంటూ ఏకంగా బండలు నాటి చుట్టూ ఇనుప తంతి వేసి రోడ్డును దిగ్బంధం చేయడంతో నివాస ప్రాంతాలకు వెళ్ళడానికి మరియు పొలాలకు వెళ్లేందుకు తీవ్ర ఇబ్బందిగా మారిందని ఆ గ్రామస్తులు తాసిల్దార్ కు ఫిర్యాదు చేసిన సంఘటన చోటుచేసుకుంది. ఇలాంటి సంఘటనే గోరంట్ల మండలంలోని నారసింపల్లి పంచాయతీ కేంద్రంలో వెలుగు చూసింది. గ్రామస్తుల వివరాల మేరకు ఇలా ఉన్నాయి. గత ఎనిమిది సంవత్సరాల క్రితం అప్పటి తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలో లక్షలాది రూపాయల ఖర్చుతో సిమెంట్ రోడ్డు వేశారని అప్పటినుంచి ఇప్పటివరకు ఎలాంటి సమస్య లేదని ప్రస్తుతం మాత్రం రోడ్డు పక్కన ఉన్న పొలం యజమాని ఈ రోడ్డు కూడా అనాధ అయినట్టు గత రెండు రోజుల క్రితం రోడ్డు కు అడ్డంగా రాతి కూసాలు నాటి వాటికి ఇనుప కంచె వేయడం జరిగిందని గ్రామస్తులు సోమవారం తాసిల్దార్ కార్యాలయంలో జరిగిన గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేశారు. ఈ సంఘటనపై తాసిల్దార్ మధు నాయక్ స్పందిస్తూ వెంటనే సంబంధిత సర్వేర్ కు సమస్య పరిష్కారం కోసం ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు రఘురాం రెడ్డి, వాసుదేవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అధినేతల ఆదేశాల మేరకు 'మై టీడీపీ' యాప్‌ను సద్వినియోగం చేసుకోవాలి: ఎమ్మెల్యే ఎం.ఎస్. రరాజు



మడకశిర అక్టోబర్ 12 సీమ వార్త సాయంకాలం తెలుగుదేశం పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా పార్టీ అధినేత, నారా లోకేష్ ఆదేశాల మేరకు మడకశిర నియోజకవర్గం శాసనసభ్యులు ఎం.ఎస్. రాజు, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి ఆదేశాల మేరకు, ప్రతి ఒక్కరు 'మై టీడీపీ' యాప్‌ను విధిగా ఉపయోగించాలని నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయం కోరుతోంది. పార్టీ శ్రేణులు, కార్యకర్తలు మరియు అభిమానులు ఈ యాప్‌ను తమ స్మార్ట్‌ఫోన్లలో డౌన్‌లోడ్ చేసుకుని, పార్టీ కార్యక్రమాలను ప్రజాక్షేత్రంలోకి తీసుకువెళ్లాలని సూచించారు. 'మై టీడీపీ' యాప్ ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాలు, పార్టీ విధివిధానాలు మరియు నాయకుల ఆదేశాలు ఎప్పటికప్పుడు సులభంగా తెలుసుకోవచ్చని, దీనివల్ల పార్టీలో ప్రతి కార్యకర్తకు మరింత బలమైన భాగస్వామ్యం లభిస్తుందని తెలిపారు. కావున, మడకశిర నియోజకవర్గంలోని ప్రతి ఒక్క టీడీపీ నాయకుడు, కార్యకర్త ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, 'మై టీడీపీ' యాప్‌ను ఉపయోగించి పార్టీ విజయానికి మరియు బలోపేతానికి తోడ్పాటునందించాలని ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండమల తిప్పి స్వామి తెలిపారు.

దసరా శరన్నవరాత్రులలో భాగంగా రెండవ రోజు శ్రీ బ్రహ్మ చారిని దేవి గా దర్శనం ఇవ్వడం జరిగింది





అమడగూరు(సీమ వార్త) అక్టోబర్ 12 మండల కేంద్రంలో వెలిసిన శ్రీ చౌడేశ్వరి దేవి అమ్మవారి శరన్నవరాత్రులలో భాగంగా రెండవ రోజు శ్రీ బ్రహ్మచారిని దేవి గా దర్శనం ఇవ్వడం జరిగింది అమ్మవారిని అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకోవడం జరిగింది తమ మొక్కుబడులను తీర్చుకోవడం జరిగింది అదేవిధంగా మంగళవారం రాజరాజేశ్వరీ దేవిగా దర్శనం ఇవ్వనున్నట్లు ఆలయ ధర్మకర్త పొట్ట పురుషోత్తం రెడ్డి పూజారులు ప్రసాద్ గణేష్ తెలిపారు

Printed, Pulished, Owned by BEEREA ESWARAYYA & Printed at M/S ESWAR Offset Printers D.No. 1-1756, Chowdeswary Colony, Gorantla, Sri Sathya Sai (Dt)A.P.
RNI No: APTEL /25/A2860 & Published at D.No. 1-1756, Chowdeswary Colony, Gorantla, Sri Sathya Sai (Dt)A.P. Editor B. ESWARAYYA Cell :9490860881